ప్రజాశక్తి

శుక్రవారం 10 అక్టోబర్ 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

అక్రమంగా తరలిస్తున్న

రేషన్ బియ్యం స్వాధీనం

- కృష్ణలంక డీలర్ సస్పెన్షన్
- వాహనం స్వాధీనం



ప్రజాశక్తి - విజయవాడ : రేషన్‌షాపులో ఉండాల్సిన బియ్యం కన్నా అదరంగా 500 కిలోలు (ఐదు క్వింటాళ్లు) తక్కువగా ఉండటంతో సర్కిల్-2 అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి (ఎఎస్ఒ) శ్రీనివాసరావు పరిశీలించి, సదరు డీలర్‌ను సస్పెండ్ చేశారు. ఆ షాపును సీజ్ చేశారు. కృష్ణలంక నెహ్రూనగర్‌లోని షాపు నెంబర్ 301లో 5,690 కిలోల బియ్యం ఉండాలి. కానీ సివిల్ సప్లై అధికారులు వెళ్లి షాపును పరిశీలించగా, 500 కిలోల బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో సంబంధిత షాపు డీలర్ ఆంజనేయులను సస్పెండ్ చేశారు. ఆయనపై సెక్షన్ 6ఎ కింద కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఒ తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ధర ప్రకారం కిలో బియ్యం రూ.36 చొప్పున రూ.18 వేల వరకు సరుకు విలువ ఉంటుందని అంచనా. ఈ నేపథ్యంలో ఆ డీలర్‌పై రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు జరిమానా విధించినట్లు ఎఎస్ఒ ప్రజాశక్తికి వివరించారు. అయితే దుకాణంలో బియ్యం వివరాలపై పౌర సరఫరాల అధికారులు, కృష్ణలంక పోలీసులు చెబుతున్న లెక్కలు వేర్వేరుగా ఉన్నాయి. 301 నెంబరు షాపులో 2,700 కిలోల బియ్యాన్ని తరలిస్తుండగా, పట్టుకున్నట్లు కృష్ణలంక పోలీసులు ప్రజాశక్తికి వివరించారు. ఆ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయుచున్న ఎపి 39విడి 4654 నెంబర్ గల బొలెరో గూడ్స్ వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వ్యాన్ యజమాని ఉయ్యూరు మహేష్‌ను అరెస్ట్ చేయగా, దుర్గాప్రసాద్ అనే వ్యక్తి పరారైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల అదుపులో ఉన్న మహేష్... కృష్ణాజిల్లా పెనమలూరు మండలం వణుకూరు గ్రామానికి చెందిన వ్యక్తి. మహేష్, దుర్గా ప్రసాద్ కృష్ణలంక ప్రాంతంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తూ గుంటూరులోని కోళ్ల వ్యాపారులకు అమ్ముతుంటారని, ఈ క్రమంలోనే కృష్ణలంక 301 షాపు డీలర్ ఆంజనేయులు వద్ద 2,700 కిలోల బియ్యాన్ని కొనుగోలు చేసి, గూడ్స్ వ్యాన్‌లో లోడింగ్ చేస్తున్న క్రమంలో పట్టుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు. వ్యాన్‌ను స్వాధీనం చేసుకొని మహేష్‌పై కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటలక్ష్మి తెలిపారు.

జిఎస్‌టి సంస్కరణలతో ప్రయోజనాలు

అవగాహనా ర్యాలీ ప్రారంభోత్సవంలో కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : జిఎస్‌టి సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని, సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్‌తో సామాన్యులకు ప్రయోజనం కలుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. నగరంలోని ఓల్డ్ జీజీహెచ్ వద్ద గురువారం సూపర్ జీఎస్‌టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జీఎస్‌టీ విజయవాడ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సూపర్ జీఎస్‌టీ 2.0తో వివిధ రంగాల్లో భారం తగ్గిందని, జీవిత బీమాపై పాత రేటు 18 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందని, ఆరోగ్య-కుటుంబ బీమాలోనూ ఇదే రకమైన మినహాయింపు అందుబాటులోకి వచ్చిందని అన్నారు. గతంలో ప్రాణ రక్షక మందులపై జీఎస్‌టీ 12 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందన్నారు. వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ కిట్లపై 12 శాతం ఉన్న పన్ను 5 శాతానికి తగ్గిందన్నారు. ఈ సంస్కరణలతో జరుగుతున్న మేలుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్త జీఎస్‌టీ సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ. 8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు దాదాపు రూ.300 కోట్లు మేర ప్రయోజనం కలుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ చికిత్సా ఖర్చులు, పరీక్షల ఖర్చులూ తగ్గుతాయని వెల్లడించారు. జీఎస్‌టీ విజయవాడ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ సాధారణ మందులపై పాత జీఎస్‌టీ 12 శాతం ఉంటే ఇప్పుడది 5 శాతానికి తగ్గిందని, టెస్టింగ్ కిట్లపై పాత జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది 5 శాతానికి తగ్గిందన్నారు. వైద్య సేవల రంగంలో జీఎస్‌టీ సంస్కరణల ప్రయోజనాలను డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని వివరించారు. ఈకార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాధు ప్రసాద్, సెక్రటరీ డీవీఆర్ సాయికుమార్, ట్రెజరర్ జి.శ్రీహరిరావు, ఔషధ నియంత్రణ పరిపాలన అసిస్టెంట్ డైరెక్టర్ కె.అనిల్ కుమార్, జీఎస్‌టీ గొల్లపూడి సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.ప్రజ్ఞా రాధిక, ఆసుపత్రి వైద్యాధికారులు, జీఎస్‌టీ అధికారులు పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



కల్తీ @ బెల్ట్ షాపులు

యథేచ్ఛగా అమ్మకాలు

ప్రజాశక్తి - కంచికచర్ల, వీరులపాడు : కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కల్తీ మద్యం అమ్మకాలకు బెల్ట్‌షాపులు కేరాఫ్‌గా మారాయి. మద్యం వ్యాపారులే బెల్ట్‌షాపుల ద్వారా నకిలీ, కల్తీ మద్యం అమ్మకాలు జరిపి జేబులు నింపుకుంటున్నారు. అమాయక ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. సంబంధింత శాఖ సిబ్బంది మద్యం వ్యాపారంలో బినామీలుగా ఉండటంతో ఈ ప్రాంతంలో వందలాది బెల్ట్‌షాపుల్లో లెక్కకు రాని కల్తీ మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. లైసెన్స్ మద్యం షాపుల నుండి వచ్చే ఆదాయం కంటే, బెల్ట్‌షాపుల ద్వారా జరిగిన కల్తీ మద్యం విక్రయాలతోనే వచ్చే ఆదాయం రోజువారీగా లక్షల్లో ఉన్నట్లు అంచనా. కల్తీ మద్యం విక్రయాలకు 90 శాతం బెల్ట్ షాపులనే ఎంచుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏడాది కాలంగా ప్రతి గ్రామంలోనూ రాజకీయ నాయకులు, ఎక్సైజ్ అధికారుల అండదండలతో వీధికొకటి చొప్పున విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. కంచికచర్ల ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో ఎనిమిది లైసెన్సు మద్యం దుకాణాలకు అనుసంధానంగా 180కిపైగా బెల్ట్‌షాపుల్లో పగలూ రాత్రి తేడాలేకుండా యథేచ్ఛగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. అయితే ఆయా షాపుల నుంచి బెల్ట్‌షాపులకు సరఫరా చేసే మద్యంలో 50 శాతానికిపైగా మద్యం బాటిళ్లు కల్తీవేనని చెబుతున్నారు. మందుబాబుల బలహీనతను ఆసరాగా చేసుకున్న మద్యం వ్యాపారులు తక్కువ ధరకు ఎలాంటి అనుమతులు లేకుండా దొంగచాటుగా కల్తీ మద్యాన్ని తీసుకొచ్చి బెల్ట్ షాపుల నిర్వాహకులకు అంటకట్టారని, తద్వారా గ్రామాల్లో విచ్చవిడిగా అమ్మకాలు జరిపించి అమయాకుల శ్రమను దోచుకుంటున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంచికచర్లతోపాటు వీరులుపాడు మండలంలో పలు గ్రామాల్లో బెల్ట్‌షాపుల వద్ద కల్తీ మద్యం విస్తతంగా అమ్మకాలు సాగాయి. జుజ్జూరు, వెల్లంకి, అల్లూరు గ్రామాల్లో ప్రభుత్వం లైసెన్స్ పొందిన మద్యం షాపులు నిర్వహిస్తున్నారు. జుజ్జూరు గ్రామ సమీపంలోని నరసింహారావుపాలెం తోటమూల వద్ద నిర్వహిస్తున్న మద్యం షాపు ఎక్సైజ్ అధికారులకు వాటాలు ఉన్నాయని ఆ ప్రాంత ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇటీవల ఇదే షాపులో మద్యం సేవించి బీరు బాటిల్‌తో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటన జరిగింది. దాడిలో గాయపడిన వ్యక్తులు నందిగామ ఆరోగ్య కేంద్రంలో వైద్యం చేసుకున్నా మద్యంషాపుపైగానీ, దాడికి పాల్పడిన వారిపైగానీ పోలీసులు కేసు నమోదు చేయలేదని ప్రజలు చెబుతున్నారు. బెల్ట్



షాపుల్లో మద్యం లూజు విక్రయాలు సాగుతున్నా పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. కార్మికులు, కూలీలు ఎక్కువగా తాగే మ్యాగ్ డోల్ విస్కీ (ముసలోడు) మందు తీసుకుంటారు. అదే రంగుతో ఉన్న కల్తీ మద్యం సీసాకు ప్రైవేటు స్టిక్కర్లు అంటించి క్వాటర్ బాటిల్ రూ.110 చొప్పున బెల్ట్ షాపులకు మద్యంషాపు నిర్వాహకులు అమ్మి సొమ్ము చేసుకున్నారని తెలిసింది. ఎక్సైజ్ శాఖ సిబ్బంది కన్నుసన్నల్లో కల్తీమద్యం వ్యాపారం యథేచ్ఛగా సాగిందని చెబుతున్నారు. అనధికారికంగా అమ్మే కల్తీమద్యం ఒక్కో క్వాటర్ బాటిల్‌కు రూ.80లకు పైగా మిగులుతాయని అంటున్నారు.

ప్రజలు ఆరోగ్యంతో చెలగాటం

కంచికచర్ల పరిసర ప్రాంతాల్లో మందుబాబుల బలహీనతను ఆసరాగా చేసుకొని బెల్ట్‌షాపుల ద్వారా యథేచ్ఛగా నకిలీ కల్తీమద్యం అమ్మకాలు జరిపి ప్రజలు ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం మోపుతామన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలను సైతం బేఖాతర్ చేస్తూ, రాజకీయ నాయకులు, ఎక్సైజ్ అధికారులు, మద్యంషాపు నిర్వాహకుల అండదండలతో బెల్ట్‌షాపులు పుట్టగొడుగుల్లా వెలిశాయి.

నామమాత్రంగా తనిఖీలు

ఎక్సైజ్ అధికారులు నామమాత్రంగానే తనిఖీలు నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్యం వ్యాపారులకు, అధికారులకు వాటాలు ఉన్నాయని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మరోవైపు ప్రతి బెల్ట్ షాపు నుండి ప్రతినెలా ఎక్సైజ్ అధికారులకు రూ.3 వేల చొప్పున ముట్ట చెప్పాల్సిందేనని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు నామమాత్రంగా ఉంటున్నాయని అంటున్నారు.

బాధ్యతల నిర్వహణలో మేటి ప్రజాశక్తి శ్రీనివాస్

సంస్మరణ సభలో వక్తలు



సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఎంపిపి అనగాని రవి

ప్రజాశక్తి - ఉంగుటూరు (గన్నవరం) : సాధారణ కుటుంబం నుండి వచ్చి, చింతపల్లి పాపారావు భవనమే చిరునామాగా మలచుకుని ఇటు ప్రజాశక్తి విధులు, అటు పార్టీ బాధ్యతలను శ్రీనివాస్ ఉన్నతంగా నిర్వర్తించి అందరి ఆదరాభిమానాలను చూరగొన్నారని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. సెప్టెంబరు 27న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రజాశక్తి గన్నవరం విలేకరి నెక్కలపు శ్రీనివాసరావు సంస్మరణ సభ గురువారం కృష్ణాజిల్లా గన్నవరంలోని చింతపల్లి పాపారావు భవనంలో జరిగింది. సిపిఎం గన్నవరం పట్టణ కార్యదర్శి సూరగాని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల పక్షాన వార్తలు, కథనాలు రాయడంతోపాటు పార్టీ అభివద్ధికి కషి చేశారని కొనియాడారు. శ్రీనివాస్ మృతి తీరనిలోటన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. గన్నవరం ఎంపిపి అనగాని రవి మాట్లాడుతూ సమాజాభివద్ధి కమ్యూనిస్టులకే సాధ్యమన్నారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ శ్రీనివాస్ ప్రజాశక్తిని ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర పోషించారన్నారు. అందరితో స్నేహభావంతో మెలిగి, అందరి మన్ననలు పొందారని, తద్వారా పార్టీకి, ప్రజాశక్తికి మంచి పేరు తెచ్చారని అన్నారు. ప్రజాశక్తి ఉమ్మడి కష్ణాజిల్లా కన్వీనర్ ఎం.బి.నాథన్ మాట్లాడుతూ కత్తి మీద సాముగా ఉండే పాత్రికేయ వృత్తిలో శ్రీనివాస్ మూడు దశాబ్దాలకుపైగా కొనసాగి ప్రజల వాణిని వినిపించారన్నారు. చిరునవ్వు, చొరవ, పట్టుదల అనే మూడు ఆయుధాలతో ప్రజాశక్తిని గన్నవరం ప్రాంతంలో ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. జిల్లాలో మిగిలిన విలేకరులకు 'ఐకాన్'గా

(మిగతా 2లో)



సభలో మాట్లాడుతున్న వై.నరసింహారావు, ఎం.బి.నాథన్



డిఆర్‌ఒకు వినతిపత్రం సమర్పిస్తున్న ఫ్యాప్టో నాయకులు

నేటి నుండి బోధనేతర పనులు బహిష్కరణ : ఫ్యాప్టో

డిఆర్‌ఒ, డిఇఒలకు వినతిపత్రాలు సమర్పణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఫ్యాప్టో 'పోరుబాట' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుండి బోధనేతర కార్యక్రమాలను నిలిపివేస్తున్నామని ఉపాధ్యాయ సంఘాలు (ఫ్యాప్టో) వెల్లడించాయి. ఈ మేరకు విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఒ లక్ష్మీ నరసింహంకు, జిల్లా విద్యా శాఖాధికారి యువి.సుబ్బారావుకు ఫ్యాప్టో నేతలు గురువారం వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఫ్యాప్టో ఎన్‌టిఆర్ జిల్లా చైర్మన్ ఎ.సుందరయ్య మాట్లాడుతూ బోధనలో మెరుగుదల ద్వారా మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని, అందుకుగాను బోధనేతర కార్యక్రమాలు అడ్డంకిగా ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో బోధనేతర కార్యక్రమాలను, విద్యాశక్తి కార్యక్రమాలను ఈనెల 10వ తేదీ నుండి బహిష్కరిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులకు చదువు చెప్పే సమయం కన్నా యాప్లు, కోడిగుడ్లు, చిక్కిళ్ళు పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, యోగాంధ్ర కార్యక్రమం, మెగా పేరెంట్స్ మీటింగ్ ఫోటోలు అప్లోడ్ చేయడం వంటి బోధనేతర పనులతో విలువైన బోధనా సమయం దుర్వినియోగం అవుతుందన్నారు. ఫ్యాప్టో ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఇంటి రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కో చైర్మన్ జీ.రామారావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ వేముల బిక్షమయ్య, సయ్యద్ ఖాసీం, నాయకులు కుక్కడపు శ్రీనివాసరావు, జి.అనుగ్రహ ప్రసాద్, అష్హర్ రుష్ది పాల్గొన్నారు.

రోడ్లపై వర్షం నీరు నిల్వ లేకుండా శాశ్వత చర్యలు : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారాన్ని తీసుకురావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్ ఆటోనగర్ ప్రాంతాల్లో ఆయన గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ కన్సల్టెంట్స్‌తో దీనికి ఒక శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. డ్రైన్ల ప్రవాహానికి అడ్డొచ్చే ఆక్రమణలను, ఇరుకైన మార్గాలను తొలగించి, కాలువలను వెడల్పు చేసే ప్రక్రియ మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆటోనగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈపర్యటనలో చీఫ్ ఇంజినీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, పర్యవేక్షణ ఇంజినీర్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం పాల్గొన్నారు.



డ్రైనేజీని పరిశీలిస్తున్న విఎంపి కమిషనర్ ధ్యానచంద్ర

బాధ్యతల నిర్వహణలో మేటి ప్రజాశక్తి శ్రీనివాస్

(మొదటి పేజీ తరువాయి)

నిలిచారని కొనియాడారు. సిపిఐ నాయకులు కొండా వీరాస్వామి మాట్లాడుతూ శ్రీనివాస్ మతి ఎర్రజెండాకు, ప్రజాశక్తికి తీరని లోటన్నారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, టివి.లక్ష్మణస్వామి, బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ, సిపిఎం బాపులపాడు, ఉంగుటూరు మండలాల కార్యదర్శులు బేతా శ్రీనివాసరావు, అజ్మీర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్ : దసరా మహోత్సవాలలో రెడ్ క్రాస్ సంస్థ అందించిన సేవలు ప్రశంసనీయమైనవని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన రెడ్‌క్రాస్ వాలంటీర్ల అభినందన సభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ.... దసరా మహోత్సవాలలో వద్ధులకు, వికలాంగులకు రెడ్‌క్రాస్ వాలంటీర్లు మంచి సేవలు అందించారని చెప్పారు. ఉత్సవాలు జరిగిన 11 రోజులపాటు వాలంటీర్లు అలుపెరగకుండా రాత్రింబవళ్లు పనిచేశారని చెప్పారు. ఉత్సవాలు విజయవంతంగా ముగియడంలో రెడ్ క్రాస్ పాత్ర కూడా ఉందన్నారు. ఇదే సేవాభావంతో భవిష్యత్తులో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. ఉత్తమ సేవలు అందించిన రెడ్ క్రాస్ వాలంటీర్లకు జిల్లా కలెక్టర్ అభినందన పత్రాలు అందజేశారు. ప్రముఖ వైద్యులు, ఇండియన్ రెడ్‌క్రాస్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, వేదికపై డాక్టర్ సమరం తదితరులు

సొసైటీ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి. సమరం మాట్లాడుతూ ఒక షిఫ్ట్‌కు 20 మంది చొప్పున మూడు షిఫ్టుల్లో రోజుకు 60 మంది విద్యార్థులు దసరా ఉత్సవాల్లో వాలంటీర్లు సేవలందించారని చెప్పారు. కేబీఎన్, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల, సిద్ధార్థ ఫార్మసీ కళాశాలల యూత్ రెడ్ క్రాస్ విభాగాల విద్యార్థులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నట్లు తెలిపారు. రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల్లో కూడా రెడ్‌క్రాస్ బందాలు పాల్గొంటున్నాయని తెలిపారు. రెడ్‌క్రాస్ ఎన్టీఆర్ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి మాట్లాడుతూ నదిలో, కాల్వల్లో ఉన్న వ్యర్థాల తొలగింపునకు 'వందే కష్ణం' కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఇ.చిట్టిబాబు, సిద్ధార్థ ఫార్మసీ కళాశాల, కేబీఎన్ కళాశాల, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలల రెడ్ క్రాస్ యూత్ వింగ్ వాలంటీర్లు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జి.నటరాజు

సిజెఐపై దాడి యత్నానికి ఖండన

ఎస్ఆర్ఆర్ కళాశాల వద్ద వాకర్స్ నిరసన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి ప్రయత్నాన్ని ఖండిస్తూ గురువారం విజయవాడ మాచవరం వాకర్స్ నిరసన కార్యక్రమం చేపట్టారు. సిజెఐపై బూటు విసిరి మతోన్మాదాన్ని మరింత రెచ్చగొట్టే చర్యలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గేటు వద్ద కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), ప్రజాస్వామ్య కాముకులు నిరసన తెలిపారు. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నటరాజు అధ్యక్షతన జరిగిన నిరసన సభలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారావు, మాజీ అధ్యక్షులు లంక జానయ్య, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి తదితరులు పాల్గొని సుప్రీంకోర్టులో జరిగిన మత దరహంకార చర్యను తీవ్రంగా ఖండించారు. మాల్యాద్రి మాట్లాడుతూ మనోత్మాదుల చర్య రాజ్యాంగంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ నాయకులు ప్రకాశరావు, శంకర్రావు, మహిళా కన్వీనర్ కష్ణవేణి, గుడిసె అమతరావు, మరీదు సుబ్బారావు, వెంకటేశ్వరరావు, ప్రకాష్ రావు, ఫార్మా కంపెనీ డైరెక్టర్ డోకిపర్తి శంకరరావు, పున్నారావు, ఉమామహేశ్వరరావు, మహమ్మద్ షబ్బీర్, షేక్ రసూల్, వరప్రసాద్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నేతల పాలాభిషేకం

ప్రజాశక్తి - విజయవాడ : దేవలంపేటలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఘటనను వైసిపి నాయకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు, కెడిసిసిబి చైర్మన్ నెట్టెం రఘురామ్, రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శావల దేవదత్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ విమర్శించారు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపేటలో బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ప్రమాదవశత్తు నిప్పంటుకుంటే ఆఅంశాన్ని కూడా రాజకీయాలకు వాడుకోవాలని వైసిపి ప్రయత్నిస్తోందంటూ గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

రోడ్డు పనులకు రూ.1.31 కోట్లు విడుదల

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం నాగవరం - వేమవరం రోడ్డు సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా, రూ.131 లక్షలు మంజూరు చేసినట్లు గ్రామస్తుడు దారం నవీన్ కుమార్ తెలిపారు. తాము వివరించిన సమస్యలను కలెక్టర్‌కు పంపి వాటి పరిష్కారానికి నిధులు విడుదల చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. నిధులు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

నేటి నుండి నిషేధాజ్ఞలు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పోలీస్ కమిషనర్, మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎస్.వి.రాజ శేఖరబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 నుండి వచ్చే ఏడాది జనవరి 9వ తేదీ వరకు నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు. ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా వీటిని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన, ధర్నా కార్యక్రమాలను పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించకూడదని తెలిపారు.

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, కమిటీ సభ్యులతో కలిసి ఆయన పౌర హక్కుల రక్షణ చట్టం 1955, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నివారణ చట్టం 1989, మాన్యువల్ స్కావెంజింగ్ చట్టాల అమలు తీరును చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసుల వివరాలు, బాధితులకు తక్షణ పరిహారం అందించేందుకు తీసుకుంటున్న చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసుల విషయంలో ఎలాంటి జాప్యం చేయకుండా సత్వర పరిష్కారానికి కషి చేయాలన్నారు. ఈ క్రమంలో ఆయన జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఎన్ని నమోదయ్యాయి, వాటిలో ఎన్ని చార్జిషీట్లు ఫైల్ చేశారు, కేసులను ఫైల్ చేయడంలో జాప్యానికి గల కారణాలు, ఇప్పటివరకు అట్రాసిటీ బాధితులకు నష్టపరిహారం ఎంత అందించారని ఆయన డివిజన్ల వారీగా సమీక్షించారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా దళిత వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. గూడూరు మండలంలోని కంచకోడూరు, పఠాన్ పేట, అదేవిధంగా వలందపాలెం, నవీన్ మిట్టల్ కాలనీ తదితర గ్రామాలలో సరైన శ్మశాన వాటికలు లేవని, వాటికి రహదారులు, ప్రహరీ గోడలు నిర్మించాలని గుమ్మడి విద్యాసాగర్ తదితర కమిటీ సభ్యులు కలెక్టర్ ను కోరారు. దీనిపై ఆయన స్పందించి అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో కె చంద్రశేఖర రావు, ఏఎస్పీ వీవీ నాయుడు, కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, గన్నవరం డీఎస్పీలు సిహెచ్ రాజా, టి విద్యశ్రీ, ధీరజ్ వినీల్, సిహెచ్ శ్రీనివాసరావు, మచిలీపట్నం ఆర్డీవో కే స్వాతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

బందరులో చోరీ



చోరీ జరిగిన ఇల్లు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : తలుపులు బద్దలు కొట్టలేదు, బీరువా తాళాలు పగలలేదు. అయినా భారీ మొత్తంలో 216 గ్రాముల బంగారం చోరీ అయిన సంఘటన మచిలీ పట్నం చిలకల పూడి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దొంగిలించిన బంగారం విలువ ప్రస్తుతం పెరిగిన రేట్లు బట్టి 22 లక్షల నుంచి 25 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధి, ఎస్పీ కార్యాలయానికి కూత వేటు దూరంలో 216 గ్రాముల బంగారం చోరీ సంఘటనలో పోలీసులు సేకరించిన వివరాల ప్రకారం ప్రముఖ కోపరేటివ్ బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తున్న విష్ణు అనే వ్యక్తి కుటుంబ సభ్యులు అందరూ గాఢ నిద్రలో ఉన్నారు. ఆదమరిచి నిద్రపోవడంతో బుధవారం రాత్రి దొంగలు ఇంటిలోకి చొరబడి దర్జాగా బీరువా తాళాలు తీసుకుని ఇంటిలో ఉన్న 216 గ్రాముల బంగారం అపహరించి వెళ్లిపోయారు. ఉదయం నిద్ర లేచి చూసేసరికి ఇంటిలో దొంగతనం జరిగిందని గ్రహించి చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన స్థలంలో క్లూస్ టీం, డాగ్స్ టీం తో దర్యాప్తు ప్రారంభించారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో రైతాంగానికి ప్రయోజనం చేకూరేలా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే వేనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక రాజేందర్‌నగర్‌లోని అయన స్వగృహంలో ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేలా వడ్లమన్నాడు, కొమరవోలు గ్రామాల్లోని మేజర్ చానల్స్, బుడమేరులో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించేందుకు ప్రణాళికల రూపొందించినట్లు, అంచనాలను రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ లీలాకష్ణకు అందించామన్నారు. సానుకూలంగా స్పందించిన అయన అవసరమైన నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాం న్నారు. నియోజకవర్గంలోని కాలువలపై జరుగుతున్న అత్యాసర పనులు నిర్ణీత కాలంలో పూర్తిచేసేలా అధికారులు చోరవ చూపాలన్నారు. బలహీనంగా ఉన్నచోట్ల కాలువల గట్లను పటిష్టం చేసి, కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవలన్నారు. డ్రైనేజీ డీఈఈలు నాగేంద్ర కుమార్, శ్రీను ఇరిగేషన్ డీఈఈ భరత్ , డ్రైనేజీ, ఇరిగేషన్ శాఖల ఏఈలు అనీల్ ,కుమార్ ,అరుణ్, లక్ష్మీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మత్స్యకారుల కుటుంబాలకు బీమా పరిహారం అందించాలి

ప్రజాశక్తి -నాగాయలంక : చేపల వేట చేస్తూ ప్రమాదం శాస్తు సముద్రములో పడి మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు తక్షణం బీమా పరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన నాగాయలంక లో విలేఖర్లతో మాట్లాడుతూ నాగాయలంక మండల పరిధిలోని నాగాయలంక, జింకపాలెం, గుళ్ళలమోద ,సంగమేశ్వరంపాతఉపకాలి గ్రామాలకు చెందిన ఐదుగురు మత్స్యకారులు చేపల వేట చేస్తూ ప్రమాదవశాస్తూ సముద్రంలో పడి మరణించారన్నారు. వీరిలో చాల మంది చనిపోయి ఏడాడి కావాస్తున్న నేటివరకు వీరి కుటుంబాలకు బీమా పరిహారం అందక పలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాగాయలంక కు చెందిన మేడా కపారావు అనే మత్స్యకారడు ఎనిమిది మాసాల క్రితం చనిపోగా బీటెక్ చదివే కుమారుడు ఫీజులు కట్టలేక, అనారోగ్యం తో బాధపడుతున్న తల్లిని పోషించుకోవడానికి విద్యకు స్వస్థి పలికి కూలిపణులకు వెళుతున్నాడన్నాడి విచారం వ్యక్తం చేశారు. వీరి కుటుంబాలకు వెంటనే పరిహారం అందించాలని కోరారు.

ప్రజా సమస్యలు పట్టని కూటమి ప్రభుత్వం : కైలే



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కైలే

ప్రజాశక్తి-పామర్రు : కూటమి ప్రభుత్వానికి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజలను పట్టించుకోవడంలో లేదని పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ అన్నారు. స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలోఎమ్మెల్యేలు పవర్ చేతిలోకి తీసుకుని రాచరీక పాలన చేస్తున్నారని అన్నారు. కష్ణానదికి వరద వస్తే పర్యవేక్షించి రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కంద, అరటి, పసుపు, రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోని పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి16 నెలలైనా రోడ్లు వేయడం లేదని నచ్చిన వారికి కాంట్రాక్టు పనులు ఇస్తున్నారని అన్నారు. ప్రజల సమసేల గురించి ప్రశ్నిస్తే కేసులు పెడతామని ఈ ప్రభుత్వం బెదిరిస్తుందని అన్నారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరావు, మండల పరిషత్ అధ్యక్షుడు దాసర అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆరెపల్లి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నాయకుడు నత రవి, పంచాయతీ ఉపసర్పంచ్ బాల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టవిరుద్ధంగా టపాసులు నిల్వ ఉంచితే చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : దీపావళి పండుగ పురస్కరించుకొని బాణసంచా తయారీ కేంద్రాలు, షాపులు అనుమతులు తప్పనిసరిగా తీసు కోవాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా,నిబంధనలకు విరుద్ధంగా టపాసులు తయారుచేసిన, నిల్వ ఉంచిన, విక్రయించిన వారిపై చట్ట ప్రకారం ప్రకారం చర్యలు తప్పవన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకొని కొంతమంది అక్రమార్కులు లాభాలను ఆశించి సుదూర ప్రాంతాల నుండి బాణసంచాను, వాటి తయారీ మూడి పదార్థాలను కొనుగోలు చేసి నివాస ప్రాంతాలలో నిల్వ చేయడం, కొంతమంది నివాస గహాలనే బాణసంచా తయారీ కేంద్రాలుగా నిర్వహిస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని సూచించారు. బాణసంచాను తయారి, నిల్వలు, విక్రయాలు నిర్వహించేందుకు పోలీసు వారి అనుమతి తప్పనిసరి నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నప్పటికీ ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా జనావాసాల మధ్యలో గోడాన్స్ ఏర్పాటుచేసి ప్రజా భద్రతను, ఆరోగ్యాన్ని దెబ్బతీసి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.



సాంకేతిక పరిజ్ఞానంతో రోడ్డు ప్రమాదాలు నివారణ : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో సాంకేతిక పరిజ్ఞానంతో రహదారి ప్రమాదాలను నివారించేం దుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో రహదారి భద్రత ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా జాతీయ రహదారుల్లోనే ప్రజలు మత్యువాత పడుతున్నా రన్నారు. రహదారిపై వాహనాల్లో వెళ్లేటప్పుడు వాహనచోదకులు రహదారికి ఇరువైపులా రహదారి భద్రత సూచికలు ఉన్నప్పటికీ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. గూగుల్ మ్యాప్ వేసుకొని చాలామంది వాహన చోదకులు రహదారిపై వెళ్లేటప్పుడు ఎక్కడైనా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ సమీపంలోకి వచ్చినప్పుడు వారికి వెంటనే గూగుల్ మ్యాప్ లోనే సూచికలు ఉండే విధంగా గాని, లేదా టోన్ అలర్ట్ పంపడం గానీ ఏర్పాటు చేస్తే జాగ్రత్తగా వెళ్లే అవకాశం ఉందని, తద్వారా చాలా వరకు ప్రమాదాలు నివారించవచ్చన్నారు. ఈ సమావేశంలో చెన్నైకి చెందిన సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్లు నవీన్ కుమార్, రాగుల్, ఐరాడ్ రోల్ అవుట్ మేనేజర్ కళ్యాణ్, రవాణా అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

భారీ వాహనాల రాకపోకలు నిలిపివేత

ప్రజాశక్తి -నందివాడ : జనార్ధనపురం గ్రామం నుండి నందివాడ గ్రామం వైపు వచ్చే రోడ్డులో నందివాడ హైస్కూలు హాస్టలు వద్ద టర్నింగ్లో లారీ పడిపోవడంతో దానిని బయటకు తీసి యుద్ధ ప్రాతిపదికన కాలువ కల్వర్టును మరమ్మతులు చేశారు. నందివాడ నుండి కుదరవల్లి, లక్ష్మీ నరసింహపురం గ్రామాల వైపు హెవీ వెహికల్స్ రాకపోకలు ఆర్ అండ్ బి డిఈ సూచన మేరకు తాత్కాలికంగా నిలిపవేశారు. ప్రస్తుతం మోటార్ సైకిల్, ఆటోలకు మాత్రమే అనుమతి ఉందని అధికారులు పేర్కొన్నారు.



పిడిఎస్ బియ్యం పరిశీలిస్తున్న పోలీసులు

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-గుడివాడ : పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అటోలో ఉన్న 1087 కేజీల బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు 1టౌన్ సిఐ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక కార్మికనగర్‌లో బియ్యం అక్రమం నిల్వచేసి వాటిని తరలిస్తున్నట్లు సమాచరం రావడంతో సుమార్ 22 బస్తాల బియ్యం, అటోను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న ఎస్‌ఐ సత్యనారాయణ

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం : ఎస్‌ఐ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మాసం గురించి గుడ్లవల్లేరు ఎస్ఈఆర్ఎమ్ హైస్కూల్లో విద్యార్థులకు గురువారం ఎస్ఐ ఎన్‌వివి సత్యనారాయణ అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. సైబర్ సెక్యూరిటీ నేరాల తీరును వివరిస్తూ వీడియోలు స్క్రీన్‌పై విద్యార్థులకు చూపించారు. అలాగే మహిళల భద్రత, రహదారి భద్రత నియమాలను కూడా వివరించారు. లాటరీ, ఓటీపీ, ఫైల్ మోసాలు, పెట్టుబడి, షేర్ మార్కెట్ గ్రూపులు, లోన్ యాప్‌లపై మోసాలను నివారించుకునేందుకు 1930 నెంబర్‌కు డయల్ చేయాలన్నారు. మహిళా భద్రత, రోడ్డు భద్రతకు 112కు డయల్ చేయాలని కోరారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు నో చెప్పాలని సూచించారు.

ఒత్తిడిని జయిద్దాం... హాయిగా జీవిద్దాం



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: మనిషి ఎల్లప్పుడూ ఆనందంగా... ఉత్సాహంగా ఉండాలి అంటే మనసు ఉత్సాహంగా ఉండాలి. ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్ర పోయే వరకు ఒక యంత్రంగా పనిచేస్తున్నారు. దీని కారణంగానే తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఉద్యోగులే కాదు... మహిళలు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ తీవ్ర మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారు. మానసిక సమస్యల వల్ల అనేక రకాలైన అనారోగ్య సమస్యలు కూడా వస్తున్నాయి. ఈ సమస్యల నుండి బయట పడుతున్నవారు కొంతమంది అయితే మరికొంత మంది తట్టుకోలేక ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఖచ్చితంగా మానసిక ఆరోగ్యం బాగుండాలని మానసిక వైద్యులు చెబుతున్నారు. మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే ప్రతి ఒక్కరూ రోజంతా తాను చేసే పనిలో ఆనందంతో పాటు ఉత్సాహాన్ని చూపిస్తారని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అక్టోబరు 10న మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతను గుర్తించి 'వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్' 1992 నుండి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. 'విపత్తులు ఆపత్కాలంలో మానసిక ఆరోగ్య సేవల లభ్యత' అనే నినాదంతో 2025 కార్యక్రమాల నిర్వహణకు పిలుపునిచ్చింది.

మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత

సంపూర్ణ ఆరోగ్యమంటే కేవలం శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక, సామాజికంగా కూడా ధృఢంగా ఉండాలి. మనిషి తన ఆలోచనలు, భావోద్వేగాలు నియంత్రించుకోగలిగి, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని, సరైన నిర్ణయాలు తీసుకోవాలి. తనకు, కుటుంబానికే కాకుండా, సమాజ ఉన్నతికి కూడా ఎంతో కొంత తోడ్పడగలిగినపుడే అతడు పరిపూర్ణ ఆరోగ్య వంతుడిగా పరిగణించబడతాడు. ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు, తొక్కిసలాటల్లో వందలాది మరణాలు లాంటి సందర్భాలలో, కోవిడ్‌లో మానసిక రుగ్మతలు కనీసం 25 శాతం పెరిగినట్లు పరిశోధనల్లో తేలింది. యువతలో మొబైల్ అడిక్షన్, డిప్రెషన్, గాంబ్లింగ్ సమస్యలు అధికమయ్యాయి.

నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

నేడు వాక్ ఫర్ మెంటల్ హెల్త్

వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా ఇండ్లాస్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో 'వాక్ ఫర్ మెంటల్ హెల్త్' కార్యక్రమం జరుగనుంది. ఈ సందర్భంగా నగరంలోని ఇండియన్ మెడికల్ అసోషియేషన్ హాల్ వద్ద నుండి ఆరోగ్య అవగాహనా నడక కార్యక్రమాన్ని ఉదయం ఏడు గంటలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖరఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి అతిధులుగా పాల్గొంటారు.



మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలి

డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి

నేడు మానసిక సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీని కారణంగా మానసిక ఆనారోగ్యానికి ఎక్కువ మంది గురవుతున్నారు. ఆర్థిక కారణాలు, ఇంటిలోని పరిస్థితులు ఇతర కారణాల వల్ల మానసికంగా ఆందోళన చెందుతున్నారు. ఈ ఆందోళనే వారిని అనారోగ్యానికి గురిచేస్తుంది. అయితే అనారోగ్యానికి గురైన తరువాత ఏవిధమైన చికిత్స తీసుకోవాలో కూడా తెలుసుకోలేకపోతున్నారు. మానసిక ఆరోగ్యంపై విస్తృత స్థాయిలో అవగాహన ప్రభుత్వం కల్పించడంతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలి. అలాగే బడ్జెట్‌లో కూడా మానసిక ఆరోగ్యానికి కేటాయింపులు పెద్ద మొత్తంలో కేటాయింపులు జరగాలి. రోజురోజుకూ మానసిక సమస్యలు పెరుగుతున్న క్రమంలో మానసిక వైద్య విద్యకు కూడా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.



కళాశాలల్లో అవగాహన కల్పించాలి

డాక్టర్ విశాల్

మానసిక ఆరోగ్య సమస్యలు పెద్ద వారితో పాటు కళాశాల యువత, చిన్ని పిల్లల్లో కూడా వస్తున్నాయి. కాబట్టి కళాశాలల్లో మానసిక ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలి. ఇటీవల కాలంలో చిన్న పిల్లల్లో కూడా అనేక సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా పిల్లలకు సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌కు దూరంగా ఉంచాల్సిన అవసరం ఉంది. అంతకంటే ముఖ్యంగా చిన్ని పిల్లలు, యువత ఏమి చేస్తున్నారనే దానిపై తల్లిదండ్రులు నిత్యం గమనించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా కళాశాల యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వాటికి ఆకర్షితులు కాకుండా ఉండాల్సిన అవసరం ఉంది.




ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మైలవరం: ఇటీవల మండలంలోని వెల్వాడం గ్రామంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో నివాసాలు కోల్పోయిన బాధితులకు లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పియంసిసి నివృత్‌రావు సహకారంతో జిల్లా గవర్నర్ వివిపిఎస్ ఆంజనేయులు రూ.10 వేలు, లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం రూ.27 వేలు నగదుతో పాటు 75 కేజీల బియ్యాన్ని బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధమ వైస్ గవర్నర్ ప్రసాద్, సెకండ్ వైస్ గవర్నర్ చెన్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జీఎస్టీ కోఆర్డినేటర్ ముత్య ప్రసాద్, ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ సుదీర్ పాల్ రెడ్డి, చిల్డ్రన్ ఐ కేర్ కోఆర్డినేటర్ వై శ్రీనివాసరావు, జెడ్‌సి తిరుమల శెట్టి శ్రీధర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాస్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం: ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా చేస్తున్న ఉద్యమంలో భాగంగా గురువారం మైలవరం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ ఓట్ల చోరీతో గద్దెనెక్కిన ప్రధాని నరేంద్ర మోడీ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఎన్నికలపై లేవనెత్తిన సందేహాలు, ఆరోపణలకు ఎలక్షన్ కమిషన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం రామకృష్ణ, దోసపాటి గిరి కుమార్, పిట్టల నాగేశ్వరరావు, అన్నవరపు దుర్గారావు, బండి చంటి, అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



వేణుగోపాలరెడ్డికి పరామర్శ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : టిడిపి నాయకులు వేణుగోపాలరెడ్డి భార్య ఇటీవల మృతిచెందడంతో కుటుంబ సభ్యులను ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గన్నె ప్రసాద్(అన్నా) పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పైడిమర్ల కిరణ్ కుమార్‌రెడ్డి, మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్ద బాబు), బాలకృష్ణారెడ్డి, పోతురాజు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఇంట్లో వస్తువులు ధ్వంసం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : ఈ నెల ఆరో తేదీన కురిసిన భారీ వర్షానికి పడిన పిడుగుపాటుకు మండల పరిధిలోని రుద్రవరం గ్రామ పంచాయతీ శివారు శాయన్నపాలెం ఎస్సీ ఏరియాలో గృహాల్లో ఉన్న టివి లు, ఫ్రిజ్‌లు దెబ్బతిన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ రాత్రి చూస్తూ ఉండగానే పెద్ద శబ్దంతో పిడుగు పడటంతో కొత్తగా వేసిన విద్యుత్ లైట్లు దెబ్బతిన్నాయి. అలాగే గృహాలలో ఉన్న విద్యుత్ పరికరాలు దెబ్బతినడంతో ప్రజలు లబోదిబోమంటున్నారు.

4 వేల యూరియా కట్టలు పంపిణీ



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కృష్ణా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఇప్పటివరకు రైతులకు నాలుగు వేల యూరియా కట్టలు పంపిణీ చేసినట్లు సొసైటీ అధ్యక్షులు యానాల గోపిచంద్ తెలిపారు. పట్టణంలోని కృష్ణా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ తమ సొసైటీ పరిధిలోని 14 గ్రామాల వారికి యూరియా పంపిణీ చేసినట్లు తెలిపారు.

కంది సాగు కనుమరుగు

ప్రజాశక్తి-వత్సవాయి: వాణిజ్య పంటల మోజులో పడి ఆపరాల సాగు నేడు కనుమరుగైపోయింది. గతంలో కంది, పెసర, మినుము, బొబ్బర్లు పంట సాగు చేసేవారు. కాలక్రమేనా ఆపరాలపై రైతులు ఆసక్తి పూర్తిగా తగ్గించారు. వాతావరణం లో మార్పులు చోటు చేసుకోవడంతో ఈ పంటకు పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితులు నెలకొన్నాయి. పైగా పత్తి, మిరప కొంచెం ఆదాయం కూడా ఎక్కువగా ఉందనేది రైతుల నమ్మకం. అందువల్ల ఆపరాల సాగు పూర్తిగా తగ్గిపోయింది. మండలంలో కౌలు రైతులు 2500 మందికి పైగా ఉన్నారు. రైతులు వెయ్యికి పైగా ఉన్నారు. మండల వ్యాప్తంగా 10 వేల హెక్టార్లకు పైగా వ్యవసాయం సాగు చేస్తున్నారు. మిర్చి, పత్తి పంటలపైనే మక్కువ చూపిస్తున్నారు. గతంలో కంది పంట కూడా సాగు చేసేవారు. నేడు ఏ గ్రామంలో చూసిన పత్తి, మిర్చి పంటలే దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు అక్కడ అక్కడ జొన్న పంటలు కూడా కనిపిస్తున్నాయి. రైతులు పది సంవత్సరాల క్రితం పత్తితో పాటు కంది సాగు చేపట్టేవారు. రానురాను చీడపీడలను అధికంగా రావడంతో సాగు పట్ల రైతులు మక్కువ చూపటం లేదు. దీంతో మండల స్థాయి కాకుండా నియోజకవర్గ స్థాయిలో కూడా కంది సాగు కనుమరుగైపోయింది. మార్కెట్లో కందిపప్పు ధర చుక్కలు చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం కందుసాగును ప్రోత్సహించడంలేదు. ఏ గ్రామంలో చూసినా కంది సాగు పూర్తిగా కనుమరుగైపోయింది. గతంలో రైతులు పత్తి సాగు చేస్తున్నప్పుడు ఐదు వరసలకు ఒకసారి కంది సాగు చేపట్టేవారు. అంతేకాకుండా గట్ల వెంబడి మిరప మొక్కలు, గోంగూర, బంతిపూలు సాగు చేసేవారు. కందికే ఆశించిన తెగుళ్ల మిగతా పంటల పై ప్రభావం చూపడంతో కంది సాగు పై ఆసక్తి పూర్తిగా తగ్గిపోయింది. గతంలో పది గ్రామాల్లో



వంద ఎకరాలకు పైగా కంది సాగు చేపట్టేవారు. మండల స్థాయిలో పది ఎకరాల్లో కూడా కంది సాగు చేపట్టడం లేదు. కంది సాగు చేసినప్పుడు ప్రతి రైతు ఇంట్లో కందులు పుష్కలంగా ఉండేవి. నేడు మార్కెట్లో, కిరాణా దుకాణాల్లో, కేజీ కందిపప్పు 160 రూపాయలకు కొనుగోలు చేసుకుని వస్తున్నారు. గ్రామీణ ప్రాంతం సైతం కూడా దుకాణాల్లో కందిపప్పును కొనుగోలు చేస్తున్నారు. రైతుల ఇళ్లల్లో పండిన కందులను బంధువులు కూడా పంపించేవారు.

నాసిరకం విత్తనాలతో నష్టాలు

మేలైన కంది విత్తనాలు రైతులకు అందుబాటులో లేకుండా పోయింది. రైతుల పండించిన పంటల్లో కొంతమేర విత్తనాలను ఉంచుకొని వాటిని తదితర ఏడాది లంగా వాడుకునేది క్రమేపి కంది సాగు తగ్గిపోవడంతో విత్తనం కూడా కరువైంది. నాణ్యమైన కంది విత్తనాలు కిలో 600కు పైగా ధర పలుకుతుంది. వస్తున్న విత్తనాలు నాసిరకంగా ఉండటంతో కాపు సరిగా కాయక రైతులు వరంగల్ నష్టపోతున్నారు. కంది సాగును ప్రోత్సహించడంతో వ్యవసాయ శాఖ తరపున హైబ్రిడ్ కంది విత్తనాలు అందించి పంటలను ప్రోత్సహించాలని మండల రైతులు కోరుతున్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: దుర్గగుడికి గురువారం పలువురు దాతలు విరాళాలు అందజేశారు. విజయవాడ అయ్యప్ప నగర్‌కు చెందిన టి. ఈశ్వర దుర్గా నాగేంద్ర అమ్మవారిని దర్శించుకుని అన్నదానం విభాగానికి రూ.5,89,055, లాంబాడిపేటకు చెందిన డి.రంగారావు కుటుంబ సభ్యులతో ఆలయ కార్యనిర్వహణాధికారి కలిసి నిత్యాన్నదానం పథకానికి రూ.2,02,116, గుంటూరు జిల్లా పండరీపురంకు చెందిన గుండ లక్ష్మీనారాయణ, ఆయన సతీమణి ప్రభావతి రూ.1,00,116 విరాళంగా అందజేశారు. దాతలకు అమ్మవారి దర్శనం అనంతరం చిత్ర పటం, ప్రసాదాలను అందజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలంలోని మద్దులపర్వ, శ్రీరామపురం, కునపరాజుపర్వ, నరుకుళ్లపాడు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ జె.సుశీలా దేవి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గంలో మూడు ప్రధాన రహదారుల అభివద్ధికి రూ. 4.50 కోట్లు మంజూరైనట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఇందులో నాగాయలంక మండలం ఒక్కపట్లవారిపాలెం ఓఎన్జిసి ప్లాంట్ వద్ద నుంచి, బావ దేవరపల్లి వరకు 3.2 కిలోమీటర్ల రోడ్డు, నాగాయలంక-నాలి ప్రధాన రహదారిలో చోడవరం వద్ద ఒక కిలోమీటర్ రోడ్డు, అవనిగడ్డ మండలం అవనిగడ్డ కరకట్ట నుంచి అశ్వరావు పాలెం ప్రధాన రహదారి మూడు కిలోమీటర్ల పునర్నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఈ మూడు రోడ్లకు అడిషనల్ ప్లాన్ గ్రాంట్ నిధులు 4.5 0 కోట్లు మంజూరైనట్లు బుద్ధ ప్రసాద్ తెలిపారు.

వృద్ధులకు భోజనం ప్యాకెట్లు

ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత పారిశ్రామికవేత్త రతన్ టాటా ప్రథమ వర్ధంతిని పురస్కరించు కొని అవనిగడ్డ పంచాయతీవారు సీతా లంకకు చెందిన టాటా కాన్సల్టెంట్ సర్వీసెస్ కన్సల్టెంట్ కోలాబత్తిన బిపిన్ చంద్రపాల్ ఆర్థిక సహాయంతో షిరిడి సాయి అన్న ప్రసాద సేవా సంస్థ నిర్వాహకులు చిట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో 35 మంది వృద్ధులు ,అనాధలకు గురువారం భోజనం ప్యాకెట్లు అందజేశారు. అవనిగడ్డ వంతెన సెంటర్, పులిగడ్డ బస్ స్టాప్ సెంటర్లో భోజన ప్యాకెట్లను అందజేశారు.

ఆక్వా సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లాలో సాంకేతిక పరిజ్ఞానంతో ఆక్వా సాగు వైపు దష్టి సారించేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో ఆక్వా సాగుపై సంబంధిత అధికారులు, అభ్యుదయ రైతులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పద్ధతులను అవలంబించి వినూత్న తరహాలో ఆక్వా సాగు చేయడం వలన రైతులకు ఎంతో లాభదాయకమన్నారు. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని సాగు చేసేందుకు ప్రభుత్వం తరపున అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తామన్నారు. తొలిదశలో పైలట్ ప్రాజెక్టు కింద ప్రయోగాత్మకంగా నందివాడ మండలం ఒక క్లస్టర్ గా తీసుకొని అందులోని 6 గ్రామాల పరిధిలో ఉన్న 300 మంది రైతులకు ఆక్వా సాగులో సాంకేతిక పరిజ్ఞానం జోడించే అంశంపై పూర్తి అవగాహన కలిగించాలన్నారు. ఆక్వా ఎక్స్ఛేంజ్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకులు కిరణ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్కు వివరిస్తూ 2020 సంవత్సరంలో సాంకేతిక పరిజ్ఞానంతో ఆక్వా సాగు చేయడం మొదలు పెట్టామన్నారు. ప్రస్తుతం 5 వేల మందికి పైగా రైతులు 67 వేల ఎకరాలలో ఈ విధానాలను అనుసరి స్తున్నారన్నారు. ఆసక్తిగల రైతులు ముందుకు వస్తే వారికి బ్యాంకు ద్వారా కూడా రుణాలు అందేలాగా కషి చేస్తామన్నారు. మత్స్య శాఖ జేడీ అయ్యా నాగరాజా, అభ్యుదయ రైతు ఆక్వా ఎక్స్ఛేంజ్ ప్రాజెక్టు అధినేత కుమార్ రాజు, మత్స్య శాఖ ఏడి సిహెచ్ రమేష్, ఎఫ్‌డిఓ సెలేహ తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో ప్రభుత్వ వసతి గృహాల్లోనీ విద్యార్థుల సంక్షేమం ఆరోగ్యం తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య భద్రత దష్ట్యా జిల్లాలోని 90 ప్రభుత్వ వసతి గృహాల్లో మంచినీటి ఉపరితల జలాశయాలను నెలకోసారి పరిశుభ్రం చేయాలన్నారు. ఇందుకోసం ఒక రిజిస్టర్ను నిర్వహించి స్థానిక ప్రజల సంతకాలు తీసుకోవాలన్నారు. అన్ని వసతి గహాలను ఒకసారి పూర్తిస్థాయిలో పారిశుధ్యం సంబం ధిత మునిసిపాలిటీ, పంచాయతీలు నిర్వహించా లన్నారు. వసతి గృహాల చుట్టుపక్కల చెత్తాచెదారాలను తొలగించాలన్నారు. అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఒక యాప్ ను సిద్ధం చేసి ఈ పనులన్నిటిని అందులో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి వసతి గహంలో క్లోరినేషన్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల సంక్షేమ అధికారులకు నీరు, ఆహార నాణ్యతల పరీక్షలపైన శిక్షణ తరగతులు నిర్వహించి సరైన అవగాహన కలిగించాలన్నారు. వైద్యాధికారులు, ఏఎన్ఎంలు ప్రతి నెల 3 వ గురువారం వసతి గృహాన్ని సందర్శించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సి సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, జడ్పీ సీఈవో కే. కన్నమ నాయుడు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, డిఎంహెచ్వో డాక్టర్ ఏ వెంకట్రావు తదితరులతు పాల్గొన్నారు.

జిఎస్‌టిపై అవగాహన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : జీఎస్టీ సేవింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఆరోగ్య సంబంధం అయిన మెడికల్ షాప్ లలో, హెల్త్ ఇన్సూరెన్స్,లైఫ్ ఇన్సూరెన్స్, నిత్యావసర వస్తువులు, సరుకులు మొదలైన అన్నింటిలో జీఎస్టీ ని గణినియంగా తగ్గించారని అన్నారు. టికెవిరమణ, డాక్టర్ మణిబాబు , రెడ్డిగూడెం సచివాలయం సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్యాంసుందరరావు, భవాని,రాంకుమార్, భవ్య, మాధురి, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, రెడ్డిగూడెం ఆశ కార్యకర్తలు, రెడ్డిగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీసు కేసులపై ఖండన

ప్రజాశక్తి-మొవ్వ : పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా అక్టోబర్ 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నిరసనలలో భాగంగా మచిలీపట్నం కోనేరు సెంటర్ లో ధర్నా చేసిన ప్రజాసంఘాల నాయకులపై మచిలీపట్నం పోలీసులు అక్రమ కేసు పెట్టి వేధించడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం 13 గంటల పని చట్టాన్ని ఉపసంహారించుకోవాలని, అక్రమ కేసులు పెట్టటం, ఉద్యమకారులను వేదించటం మానుకోవాలని కోరారు.

సాగుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి జగ్గయ్యపేట: మండలంలోని భూదవాడ గ్రామంలో గ్రామీణా పని అనుభవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు రంగవల్లులతో గ్రామ స్వరూపాన్ని, గ్రామాల్లో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే పంటలకు సంబంధించిన అంశాలను ఆకర్షణీయంగా చిత్రీకరించారు. రైతులకు గ్రామం, వ్యవసాయ భూముల విస్తీర్ణం, గ్రామ పటం, సీజనల్ క్యాలెండర్, మొబిలిటీ మ్యాప్, ట్రెండ్ చార్టులు, చపాతీ పటం, సమస్య చెట్టు, సమయ రేఖ వంటి గ్రామానికి సంబంధించిన వివిధ అంశాలను చిత్రాల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గరికపాడు కషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎం. రవి కిషోర్, టి.ఓ.టి డాక్టర్ ఐ వెంకట రెడ్డి రైతులకు గ్రామీణ అవగాహన కల్పించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మూడో వార్డులోని అతి ప్రాచీనమైన కోదండ రామాలయ అభివృద్ధి నిమిత్తం అదే వార్డుకు చెందిన కూనపరెడ్డి రాధాకృష్ణ, పార్వతి దంపతులు, కుమారులు త్రినాధ్, కుందన్ కుటుంబ సభ్యులు లక్ష రూపాయల విరాళం అందజేశారు. గురువారం ఉదయం ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు రూపంలో ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా కమిటీ సభ్యులు రాధాకష్ణను శాలువా, పూలమాలతో సత్క రించారు. ఆలయ ప్రధాన అర్చక పండితులు క్రోవి శ్రీరామ్ మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు అన్నపరెడ్డి కష్ణ, అన్నపరెడ్డి శ్యాంసుందర్, అన్నపరెడ్డి ఆంజనేయులు, ఓంకారం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



కెయులో క్రీడలు, సాంస్కృతిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కెయూ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పోటీలను గురువారం ఉత్సాహంగా ప్రారంభించారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ సూచనలతో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్ విజయ్ కుమారి సమన్వయంలో వర్సిటీలోని కళాశాలల విద్యార్థులు,వర్సిటీ అనుబంధ కళాశాల అయిన నూజివీడు పీజీ క్యాంపస్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కేరింతలు కొట్టారు. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు క్రీడా విభాగంలో పురుషులకు మహిళలకు విడివిడిగా పోటీలు నిర్వహించారు. టేబుల్ టెన్నిస్‌లో 20 జట్లు, వాలీబాల్ 4 జట్లు, చెస్ విభా గంలో 37 మంది పాల్గొ న్నారు. ఇంకోవైపు సాంస్కృతిక విభాగంలో సోలో, గ్రూపు సాంగ్స్, డాన్సులతో విద్యా ర్థులు కదం తొక్కారు. తోటి విద్యార్థులు గ్యాలరీల్లో కూర్చుని కేరింతలు కొడుతూ వీక్షించారు. సాంస్కృతిక విభాగంలో మొత్తంగా సోలో ప్రదర్శనలో 18 గ్రూపు ప్రదర్శనలు దాదాపు పది జరిగాయి. శుక్రవారం రెండో రోజు విద్యార్థులంతా పెద్ద ఎత్తున పాల్గొనే మరొక వినూత్న కార్యక్రమం ఫ్లాష్ మబ్ జరగనుంది. క్రీడా విభాగ సమన్వయకర్తగా పిడి డాక్టర్ గోపి, సాంస్కృతిక కార్యక్రమానికి సమన్వయకర్తగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్ దుర్గాప్రసాద్ వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వర్సిటీలోని పలు విభాగాల నుండి బోధన సిబ్బంది పాలుపంచుకున్నారు.







పనిగంటల పెంపుతో మహిళలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-కంకిపాడు : అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యనమల కుదురులో మహిళా సంఘం ఆధ్వర్యంలో వెలగా లక్ష్మణరావు విజ్ఞాన కేంద్రంలో సభ జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘం పెనమలూరు మండల అధ్యక్షురాలు షేక్ వలీబి మహిళా సంఘం పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం మహిళా సంఘం దేశవ్యాప్తంగా పనిచేస్తుందని అన్నారు. మహిళల పని గంటలు పెంచి రాత్రిపూట కూడా పని చేయించటం విచారకరమని, ఆ రకమైన చట్టాలు చేయటం ప్రభుత్వాలకు తగదని మహిళలకు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు. రాబోయే రోజుల్లో మహిళల హక్కుల కోసం మరింత ఉదృతంగా పోరాటాలు నిర్వహించాలని మహిళల సమస్యలపై ముం దు బాగాన ఉండి పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు, మాజీ వార్డు మెంబరు హుస్నేన్బి ,వాణి, శ్రీదేవి,బీజాన్ బి, నూర్జహాన్ సుశీల పాల్గొన్నారు.



ఘంటసాల మండలం శ్రీకాకుళంలో పౌష్టికాహారం అందిస్తున్న దృశ్యం

పోషణ మాసోత్సవాలు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు ఐసిడిఎస్ పరిధిలోని పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామంలో పోషకాహార మహొూత్సవంలో భాగంగా చక్కెర, నూనె వినియోగం తగ్గించటంపై అవగాహన కల్పించారు. చక్కెర, నూనె పదార్థాలు తక్కువగా వాడటం వలన అధిక బరువు లేదా ఊభాకాయం, స్థూలకాయం తగ్గించు కోవచ్చని గర్భిణీలు, బాలింతలకు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త డి జయశ్రీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -ఘంటసాల** : గర్భవతులు వైద్యులు అందించే సూచ నలు సలహాలు తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని శ్రీకాకుళం గ్రామ సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం శ్రీకాకుళం పీహెచ్సీలో ప్రధానమంత్రి మాత సురక్ష అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 9 నెలల కాలంలో గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గర్భంలోని శిశువు ఆరోగ్యంగా జన్మిస్తుందని తెలిపారు. అనంతరం గర్భిణీలకు పౌష్టికాహారాన్ని పిహెచ్సి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డి.సాయి శరణ్య, జనసేన నాయకులు సుగ్గన పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


నేటి నుంచి బోధనేతర పనులు బహిష్కరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఉపాధ్యాయులపై మోపుతున్న బోధనేతర పనులకు నిరసనగా శుక్రవారం నుంచి బోధనేతర పనులను బహిష్కరిస్తున్నట్లు ఏపి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) జిల్లా అధ్యక్షులు అంబటిపూడి సుబ్రహ్మణ్యం తెలిపారు. విద్యాశాఖ సహాయ సంచాలకులు ఎం. విద్యాలతకు గురువారం ఫ్యాప్టో నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోధనేతర కార్యక్రమాలతో పాఠశాలల్లో బోధన సమయం తీవ్రంగా ప్రభావితమవుతోందన్నారు. ఉపాధ్యాయులు బోధనపై దష్టి పెట్టలేకపోతున్నారన్నారు. సంఘ నాయకులు జి. నవీన్ బాబు, లెనిన్, ఈ.వి. రామారావు, జయరాజ్ పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయి... ఇంకెంత దూరం!

నత్తనడకన జలజీవన్ మిషన్ పనులు

ప్రజాశక్తి-నందిగామ: ఇంటింటికి తాగునీరు అందించాలని లక్ష్యంతో చేపట్టిన జల జీవన మిషన్ పనులు నత్తనడక సాగుతున్నాయి. కాంట్రాక్టర్ల అలసత్వం వల్ల పనులు ముందుకు సాగడం లేదు. గ్రామాల్లో కుళాయిలు ఏర్పాటు కోసం విస్తరించాల్సిన పైపులు రహదారులు పక్కన పడేశారు. ఇంటింటికి కాదు కదా పబ్లిక్ ట్యాపుల ద్వారా కూడా సురక్షిత మంచినీరు పంపిణీ చేయక ప్రజలు త్రాగునీటి దాహార్తితో అలమటిస్తున్నారు. నందిగామ డివిజన్లో 50 కోట్ల 23 లక్షల వ్యయంతో జలజీవన్ పనులు చేపట్టారు. ఇప్పటివరకు 13 కోట్ల 59 లక్షల రూపాయలు మాత్రమే పూర్తయినాయి. మిగిలిన పనులు అసంతృప్తిగా ఉన్నాయి. నందిగామ, చందర్లపాడు, కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో మొత్తం 56,667 తాగునీటి మంచినీటి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. ప్రస్తుతం 30,236 కుళాయిలకు మాత్రమే కనెక్షన్లు ఇచ్చారు. ప్రతి ఇంటికి తాగునీరు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఏళ్ల తరబడి పనులు పూర్తికాక ప్రజలు తాగునీటి కోసం ఎదురుచూస్తున్నారు. చేసేదేమీ లేక మినరల్ వాటర్ కొనుగోలు చేసి తాగుతున్నారు. రహదారి పక్కన పైపులైన్లు గత నెలలో వచ్చిన వరదలకు కొట్టుకుపోయినాయి. స్థానికులు వాటిని వెతికి తీసుకువచ్చారు. మాగల్లులో కాంట్రాక్టర్ మూడు నెలల కిందట కొంతమేర పైపులను విస్తరించి వదిలేశారు. ఇక్కడ ట్యాంక్ ఉన్న నీరు సరఫరా చేయలేని పరిస్థితి నెలకొంది. అడవిరావులపాడు, లింగాలపాడు, రాఘవపురం, కమ్మవారిపాలెం తదితరు గ్రామాల్లో పైపులను పనులు విస్తరించాల్సి ఉంది. నందిగామలో 49 పనులకు గాను 14 కోట్ల 44 లక్షలు నిధులు కేటాయించగా, కేవలం కోటి 36 లక్షల పనులు మాత్రమే పూర్తయినాయి. చందర్లపాడు మండలంలో 54 పనులకు గాను 21 కోట్లు కేటాయించగా 6 కోట్ల 43 లక్షల పనులు మాత్రమే పూర్తయినాయి. కంచికచర్లలో 62 పనులకు



గాను 9 కోట్ల 25 లక్షలు కేటాయించగా 62 లక్షల పనులు మాత్రమే పూర్తయినాయి. వీరులపాడు మండలంలో 63 పనులు కేటాయించుగా ఐదు కోట్ల 54 లక్షలు కేటాయించగా, కోటి 18 లక్షలు పనులు మాత్రమే పూర్తయినాయి. నందిగామ ఆర్డబ్ల్యూఎస్ డిఇ ఎం.వి.ఎస్ శాస్త్రి మాట్లాడుతూ జల జీవన్ పనులు వేగవంతంగా అయ్యేలాగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మార్చి 2026 వరకు గడువు ఉందని ఈ లోగా గుత్తేదారులు అగ్రిమెంట్ చేశారని, ఇంటింటికి తాగునీరు అందించే విధంగా పనిచేస్తామని తెలిపారు.

వాటర్‌ట్యాంక్ మరమ్మతు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : 50వ డివిజన్ గొల్ల పాలెం గట్టు ప్రాంతంలోని వాటర్ ట్యాంక్ మరమ్మతు పనులకు గురువారం స్థానిక కార్పొరేటర్ బి.సత్యబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా



సత్యబాబు మాట్లాడుతూ రూ.17 లక్షల నిధులతో వాటర్లో ట్యాంక్ లోపల భాగంలో మరమ్మతులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. డివిజన్లో అభివృద్ధి పనులకు ఐదు కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ రమేష్, ఏఈ మార్క్, ఇమ్యూనిటీ సెక్రటరీ రాజేష్. స్థానిక సిపిఎం నాయకులు పి రాజు, బి రాము, సిహెచ్ రవి. ఎం.కృష్ణ, స్థానిక పెద్దలు రహిమాన్, ఎం.అప్పారావు, కొండమ్మ పాల్గొన్నారు.

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలం స్కూల్ గేమ్స్



ఫెడరేషన్ మండల స్థాయి ఆటల పోటీలు కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత ప్రారంభించారు. మండల కోఆర్డినేటర్ టి.సురేంద్రబాబు ఆధ్వర్యంలో కబడ్డీ, కోకో, వాలీబాల్, బ్యాట్మెంటన్, యోగా, చెస్, వివిధ అంశాలలో పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాల నుంచి సుమారుగా 300 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖ అధికారిని-2 పివి మాలిని పాల్గొన్నారు.

జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు మండలంలోని జమ్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన ఆటల పోటీల్లో వెల్లంకి



పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. మొత్తం 18 మంది బాలురు, మరియు ఏడుగురు బాలికలు మొత్తం 25 మంది క్రీడాకారులు వీరులపాడు మండలం తరపున జగ్గయ్యపేటలో జరగబోయే డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను వెల్లంకి పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అనిత, వ్యాయామ ఉపాధ్యాయులు చింతల నాగమల్లేశ్వరరావు అభినందించారు.

మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలోని విటిపిఎస్ కూలింగ్ కెనాల్ స్టేజ్-2 గేట్ వద్ద గురువారం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయినట్టు గుర్తించారు. అతనిఆచూకీ తెలిసినవారు ఇబ్రహీంపట్నం పోలీస్ వారికి తెలియచేయాలని ఇబ్రహీంపట్నం సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎత్తు సుమారు 5.5 అడుగులు, వయసు సుమారు 25 నుంచి 35 ఏళ్ల మధ్య ఉన్నట్లు తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంకు నందిగామకు చెందిన ప్రసాద్‌రావు, రాజకుమారి దంపతులు నిత్యా న్నదాన పథకమునకు 10,116 రూపాయలు విరాళాన్ని ఆలయ సూపరింటెండెంట్ ఎల్.లక్ష్మణ్‌కు అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ శేష వస్త్రం, ప్రసాదాలు అందజేశారు.

విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించాలి

ప్రజాశక్తిజగ్గయ్యపేట: పట్టణంలోని వాగ్దేవి మహిళా కళాశాలలో లైన్స్ క్లబ్ జగ్గయ్యపేట ఆధ్వర్యంలో విద్యార్థులకు స్ట్రెస్ ఫ్రీ ఎలా ఉండాలి, ఆత్మహత్యలను ఎలా నియంత్రించాలి, మహిళలు అన్ని రంగాలలో ఎలా ఆలోచించాలి అనే విషయాల గురించి ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్ గాంధీ వివరించారు ఈ కార్యక్రమం జగ్గయ్యపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీరామ్ బద్రి నారాయణ, సెక్రటరీ కాసిం సైదా, ట్రెజరర్ బండారు రవి, కళాశాల ప్రిన్సిపాల్ బి సురేష్, లయన్ కె.సత్యనారాయణ రావు, లయన్ జి.నారాయణ రెడ్డి, లయన్ కె.అమరనాథ్, లయన్ కె.మోహన్ బాబు పాల్గొన్నారు.

డైమెన్సిటీ 9500 చిప్‌సెట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అధునాతన కృత్రిమ మేధ అనుభవాలే డైమెన్సిటీ 9500 చిప్‌సెట్ లక్ష్యమని మీడియాటెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అంకు జైన్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం రెండు బిలియన్లకు పైగా కనెక్టెడ్ పరికరాలకు శక్తిని ఇచ్చే ప్రముఖ ఫాబ్‌లెస్ సెమీకండక్టర్ కంపెనీ మీడియాటెక్, కృత్రిమ మేధ (ఏఐ) భవిష్యత్తును మలిచేందుకు తన సాంకేతిక దిశను బలపరుస్తుందన్నారు. కంపెనీ టీఎస్ఎంసీతో కలిసి తదుపరి తరం ఫ్లాగ్‌షిప్ సిస్టమ్ ఆన్ చిప్‌ను ఎన్2పీ ప్రాసెస్ టెక్నాలజీపై అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ చిప్ ఉత్పత్తి వచ్చే సంవత్సరం చివర్లో ప్రారంభం కానుందన్నారు. కంపెనీ తన తాజా ఫ్లాగ్‌షిప్ చిప్‌సెట్ 'డైమెన్సిటీ 9500'ను ఆవిష్కరించిందన్నారు. ఈ చిప్‌సెట్ తదుపరి తరం 5జీ స్మార్ట్‌ఫోన్లను శక్తివంతం చేయడానికి రూపొందించబడిందన్నారు. ఇది ఆన్-డివైస్ ఏఐ, కన్సోల్ స్థాయి గేమింగ్ అనుభవం, అద్భుతమైన విద్యుత్ సామర్థ్యంతో మొబైల్ పని తీరును పూర్తిగా కొత్త స్థాయికి తీసుకెళ్తుందన్నారు.

వీఆర్‌ఎల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎన్టీఆర్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న వీఆర్ఎల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వీఆర్ఎల



జిల్లా సహాధ్యక్షులు మధుబాబు, ట్రెజరర్ మన్నెం పరదేశీ, గురువారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశాకి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వీఆర్ఎల సీనియారిటీ జాబితా ప్రకటించి వీఆర్ఏ లకు అటెండర్, వాచ్మెన్, డ్రైవర్లు, రికార్డు అసిస్టెంట్ ప్రమోషన్ కల్పించాలని ఎన్నో సంవత్సరాలుగా రూ.10,500 జీతంతో కుటుంబ పోషణ భారంగా ఉందని తెలిపారు.

12న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఎంజె నాయుడు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన సూర్యారావుపేటలోని హాస్పటల్ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎంజె నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ శిబిరంలో మోకాళ్లు, కీళ్లు, విరిగిన ఎముకలకు సంబంధించి వైద్య సలహాలు అందిస్తామని తెలిపారు. అన్ని రకముల చర్మవ్యాధులకు, కండరాల వాపులకు ఫిజియోథెరపీ సేవలు, జలుబు, దగ్గు,విష జ్వరాలకు సంబంధించిన వైద్య సేవలు, డిస్క్ జారుట, వెన్నుపూస సమస్యలకు వైద్యుల సలహాలు సూచనలు అందిస్తారని వివరించారు. ఎముకల సాంద్రత (బిఎండి) పరీక్షలు చేస్తామని చెప్పారు. ఎక్స్‌రే, బిపి, షుగర్‌కు రక్త పరీక్షలు చేస్తామని తెలిపారు. పరీక్షలు అనంతరం ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తామని చెప్పారు. తమ హస్పటల్ 39వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9985104104 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఎలుకల మందు పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి: రైతు సేవ కేంద్రాల ద్వారా ఎలుకల మందు బ్రోమోడయోల్‌ను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి జి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని మక్కపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వరి సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం ద్వారా పంట నష్టపోకుండా ఉచితంగా బ్రోమోడయోల్ మందును ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్కపేట గ్రామ సర్పంచి మల్లెల శివప్రసాద్, చక్రవర్తి రైతులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడల్లో శ్రీనిధి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గంపలగూడెం: ఇటీవల గంపలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎస్‌జిఎఫ్ క్రీడల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆరు విభాగాల్లో విన్నర్స్, నాలుగు విభాగాల్లో రన్నర్స్‌గా నిలిచారని శ్రీనిధి పాఠశాల కరస్పాండెంట్ బి.అంజన బాబు తెలిపారు. విద్యార్థులు గంపలగూడెం మండలం వివిధ విభాగాలకు చెందిన నాయకుల నుంచి ప్రోత్సాహకాలు అందుకున్నట్లు వివరించారు.

కల్వర్టు నిర్మించాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి ఐదవ డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పించాలని కోరుతూ ఐదవ డివిజన్ జనసేన ఇంచార్జ్ రాగాల నాని కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబుకు వినతిపత్రం అందజేశారు. కల్వర్ట్ నిర్మాణం దెబ్బతిని స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యను పరిష్కరిస్తామని చైర్మన్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రం శెట్టి నాని పాల్గొన్నారు.

చెస్ ఛాంపియన్‌గా జస్వంత్

ప్రజాశక్తి-గంపలగూడెం: ఇటీవల జరిగిన ఎస్‌జిఎఫ్ క్రీడల్లో మండల స్థాయి చెస్ ఛాంపియన్‌గా ఐదో తరగతి చదువుతున్న జటావల్ జస్వంత్ ఎంపికైనట్లు శ్రీ గాయత్రి హై స్కూల్ డైరెక్టర్ చిరుమామిళ్ల వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా జస్వంత్‌ను పలువురు అభినందించారు.

జిఎస్‌టిపై అవగాహన

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామంలో మెడికల్ జిఎస్టిపై గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో చిన్న రాట్నాలు, విస్సన్నపేట మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, మోరంపూడి రవిబాబు, రాయల సురేష్, (రాజా), తెలుగుదేశం పార్టీ నాయకులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర పనుల బహిష్కరణపై వినతి

ప్రజాశక్తి-విస్సన్నపేట: ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ ఇచ్చిన కార్యాచరణ మేరకు ఈ నెల 10వ తేదీ నుండి పాఠశాలలలో బోధనేతర కార్యక్రమాలు బహిష్కరిస్తున్నట్లు తెలియజేస్తూ విస్సన్నపేట ఫ్యాప్టో ఆధ్వర్యంలో గురువారం మండల కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టి యాకోబు, సూర్యనారాయణ, ఎల్ అంక రాజు, మురళీకృష్ణ, నాగేశ్వరరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** పాఠశాలల్లో బోధనేతర పనులు, విద్యాశక్తి కార్యక్రమాలను బహిష్కరిస్తున్నామని గురువారం రెడ్డిగూడెం మండల విద్యా శాఖాధికారి-2 పజ్జూరి రమేష్‌కి ఫ్యాప్టో నాయకులు వినతిపత్రం అందజేశారు. ముఖ హాజరు, విద్యార్థుల హాజరు తప్ప వేరే బోధనేతర కార్యక్రమాలు చేయబోమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పి.భవాని, టి.అరుణ, డి.ప్రకాష్, అనిల్, వల్లెపు శ్రీనివాసరావు, కట్టా విజయ్, రవి శంకర్,



విస్సన్నపేటలో...

శ్రీనివాసరావు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మండలంలోని చిల్లకల్లు మండల విద్యా శాఖాధికారి ఎల్.చిట్టిబాబుకు ఫ్యాప్టో నాయకులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు ఎం కృష్ణయ్య, టీవీఎల్ నరసింహారావు, జె సుధానంద్, కె రాజేంద్ర, అల్లిక నరసింహారావు, సిహెచ్ శ్రీనివాసరావు, జి ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జిఎస్టి అవగాహన సదస్సులో పాల్గొన్న పామర్రు మండలం ప్రసన్న జూనియర్ కాలేజ్ విద్యార్థులు

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన

ప్రజాశక్తి-పామర్రు : ఔషధాలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించటం ద్వారా పేద సామాన్య మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పామర్రు సిహెచ్సి ప్రధాన వైద్యులు సురేష్ బాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో గురువారం సూపర్ జీఎస్టీ-సూపర్-సేవింగ్‌పై అవగాహన కార్యక్ర మాన్ని జీఎస్టీ ఛాంపియన్లు పులిగడ్డ రాజేశ్వరి, ఇందుపల్లి స్వాతిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షణ అధికారి తుంగల మారుతీ రావు, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ సలీం, సిహెచ్సి వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఇదే విధంగా ప్రసన్న జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు, చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు జీఎస్టీ ఛాంపియన్లు రాజేశ్వరి స్వాతి లు సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన కల్పించారు. ప్రసన్న జూనియర్ కాలేజ్ అధిపతి ఎస్ వెంకట రామయ్య,చైతన్య కళాశాల ప్రిన్సిపాల్, యలమంచిలి ప్రసాద్ కాలేజీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : మండలంలోని కౌతవరంలో జీఎస్టీ తగ్గుముఖంతో వివిధ వస్తువులపై తగ్గిన ధరలపై ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు సాయి విద్యానికేతన్ అధినేత శింగంశెట్టి ఆదినా రాయణ, ఆరోగ్య సిబ్బంది కె.శిరీష, పి. ధనలక్ష్మి, 104సిబ్బంది ప్రకాష్, చార్లెస్, ఆశాలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు** : గూడూరు సి హెచ్ సి హాస్పిటల్‌లో గురువారం జిఎస్టి పై అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం సవరించిన జిఎస్టి వివరాలను ప్రజలకు వివరించారు. ఆరోగ్య వైద్య విభాగంలో సవరించిన జిఎస్టి లను తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో డిసిహెచ్ ఎస్ శేషుకుమార్, సూపరిండెంట్ నరేంద్ర, డి సీ చైర్మన్ పోతన స్వామి, హాస్పిటల్ డైరెక్టర్స్ బేతాళ స్వామి, రాసంశెట్టి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరు మండలంలో...

కార్మికులకు జీతాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు గ్రామపంచాయతీ పరి ధిలో వాటర్ ట్యాంక్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి ఒదుగు గంగాధర్ ప్రసాద్ కోరారు. పామర్రు పంచాయతీలో13 మంది కాంట్రాక్ట్ కార్మికులకు13 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని మొత్తం బకాయి 14.4 లక్షల రూపాయలు కార్మికులకు చెల్లించవలసి ఉంద న్నారు. పంచాయతీ సెక్రెటరీ సలీంని కార్మికుల జీతాల గురించి అడగగా పంచాయతీలో నిధులు లేవని వాటర్ ట్యాక్స్ వసూలు చేసుకుని జీతాలు తీసుకోమని అంటున్నారని అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా కార్యాలయంకు వెళ్లి తమ ఆర్థిక ఇబ్బందులను తమ కుటుంబంలో ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా స్పందిస్తూ తక్షణమే కార్మికులకు జీతాలు అందించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు బురదగుంట శ్రీనివాసరావు, ఈడే కష్ణ, చాట్ల సుబ్రహ్మాణ్యం, మునిపల్లి వీరాంజనేయులు,సిఐటియు మండల అధ్యక్షులు ఇంటి రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వర్లకు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు



కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

కౌలు రైతు సంఘం మహాసభ కరపత్రం విడుదల

ప్రజాశక్తి-మోపిదేవి : ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రెండవ మహాసభ మోపిదేవిలో ఈనెల 15 తేదీన జరుగుతుందని ఈ కార్యక్రమానికి కౌలు రైతులందరూ పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని పెదకలేపల్లి గ్రామంలో కరపత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని,వారికి ఎలాంటి గుర్తింపు, ప్రభుత్వ సహకారం ఉండటం లేదని తెలిపారు. పంటలకు అధిక వడ్డీలకి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టేది కౌలు రైతులని, ప్రకృతి విపత్తుల వల్ల పంటలు నష్టపోయిన వారు ఆత్మహత్యలు చేసుకుం టున్నారన్నారు. ఈ క్రాఫ్‌లో పంట నమోదు, పంటల భీమా , పంటల నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ మొదలగు పథకాలు అన్ని సొంత రైతులే పొందు తున్నారని పంటలు పండించి ప్రజలందరికీ ఆహారం అందించే కౌలు రైతులకు మాత్రం ఎలాంటి గుర్తింపు ఉండటంలేదన్నారు. వీటిపై చర్చిండానికి 15న జరిగే మహాసభను జయప్రదం చేయాలని కోరారు. మోపిదేవి మండలం అధ్యక్ష కార్యదర్శి చాలా రామారావు, మరిదు సురేష్, కౌలు సంఘం నాయకులు బెజవాడ నాగేశ్వ రరావు, జయరావు, నడుకుదుటి రమేష్ పాల్గొన్నారు.

బాణాసంచా సామాగ్రి తనిఖీ

ప్రజాశక్తి-మొవ్వ:కూచిపూడి, పెదపూడి సెంటర్లో బాణాసంచా సామాగ్రి గోదాములు తనిఖీ కోసం మచిలీపట్నం నుంచి వచ్చిన స్పెషల్ పోలీస్ శాఖ బృందం గంటల తరబడి నిరీక్షించిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. పెదపూడి గ్రామపంచాయతీ పరిధిలో గల పెడసనగల్లు రోడ్డులో గల ఒక గోదాము ను తనిఖీ చేయడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం తరలివచ్చిన స్పెషల్ బ్రాంచ్ బృందం సాయంత్రం నుంచి షాపు యజమాని కోసం గంటల తరబడి నిరీక్షించటం చర్చనీయాంశమైంది. ఆ బృందం తో పాటు కూచిపూడి ఎస్సై కేవీన్ విశ్వనాథ్, మొవ్వ తాసిల్దార్ కే మస్తాన్ ఆదేశాలతో గోదాముల తనిఖీకి తరలివచ్చిన పెదపూడి విఆర్ఓ కె.వి రాజేంద్రప్రసాద్ కూడా నిరీక్షించటం గమనార్హం. మరొక వారం పది రోజుల్లో నిర్వహించుకునే దీపావళి పండక్కి లైసెన్సులు అప్లై చేసుకోవడానికి అధికారులు ఉత్తర్వులు చేయాల్సిన ఈ తరుణంలో లక్షలాది రూపాయలు విలువగల బాణాసంచా సామాగ్రి నిర్వహించిన గోదాము తాళాలు తీయటానికి కొనసాగుతున్న హై డ్రామా పలు విమర్శలకు దారి తీసింది. చిట్ట చివరకు రాత్రి ఏడుగంటలు దాటిన తర్వాత దుకాణదారుడు గోదాము తాళాలు తీస్తే సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.





చల్లపల్లి మండలం విజయక్రాంతి కళాశాలలో...

'విజయ క్రాంతి'లో అట్లతద్ది వేడుకలు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లిలోని విజయ క్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాలలో అట్లతద్ది వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ దుట్ట శివరామ ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వేడుకలకు అతిథులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనకదుర్గ, జడ్పిటిసి రాజుల పాటి కళ్యాణి పాల్గొని విద్యార్థి నులతో కలిసి ఉయ్యాల ఊగి విద్యార్థినులను ఉత్సాహపరిచారు. మన సంస్కృతీ, సంప్రదాయాలను గౌరవిస్తూ ఆచరిస్తూ ఈ విధంగా ఈ వేడుకలను నిర్వహించడం చాలా సంతోషమని అతిథులు అన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డలోని ఎస్వీఎల్ క్రాంతి డిగ్రీ కళాశాలలో అట్లతద్ది వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ విద్యా సంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో, నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కోడలు సాయి సుప్రియ ,ఎంపీపీ తుంగల సుమతీదేవి, మాజీ ఎంపీపీ బం డే కనకదుర్గ, సర్పంచ్ గోరుముచ్చు ఉమా, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కష్ణకుమారి అట్లతద్ది వేడుకలలో పాల్గొని కళాశాల విద్యార్థులతో కలిసి ఉయ్యాలలు ఊగి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ప్రిన్సిపాల్ ఎన్ వి నాగేశ్వరరావు అధ్యాపకులు పాల్గొన్నారు.



టిడిపి నేతకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని అశ్వరాయ పాలెం గ్రామంలో టిడిపి నాయకులు విశ్వనాధుని మురళీమోహన్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ఆసు పత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టున్నారు. గురువారం ఆయనను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, చందన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు

ప్రజాశక్తి-విజయవాడ : యువతలో కళా నైపుణ్యం, జాతీయభావం పెంపొందించడంలో భాగంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న జిల్లాస్థాయి యువజ నోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.విజయవాడ కొత్తపేట కేబీఎన్ కళాశాలలో యువజనోత్సవాలు నిర్వహించనున్నామని.. గత సెప్టెంబర్ 1 నాటికి... 15-29 ఏళ్ల వయసు కలిగిన, జిల్లాస్థానికత ఉన్న యువత పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. వికసిత్ భారత్ జిల్లా స్థాయి - కల్చరల్ అండ్ ఇన్నొవేషన్ ట్రాక్ విభాగంలో ఫోక్ డ్యాన్స్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, పొయెట్రీ, డిక్లమేషన్, ఇన్నొవేషన్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు ఈ నెల 22లోపు పేర్లు నమోదు చేసుకోవాలని లేదా వేదిక వద్ద 23వ తేదీ ఉదయం పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి విజేతలు, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. పూర్తి వివరాలకు 9949522694, 9032115987 నంబర్లలో కార్యాలయ పని వేళల్లో సంప్రదించవచ్చని యు.శ్రీనివాసరావు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో తూర్పుకాపు ,గాజులకాపు వర్గాల ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తూర్పుకాపు ,గాజులకాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస. యశస్వి తెలిపారు. గురువారం మచిలీపట్నంలో పర్యటించిన ఆమె అనంతరం కలక్టరేట్ సమావేశ హాలులో ఆయా సంఘాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాలవలస యశస్వి మాట్లాడుతూ జిల్లాలో తూర్పు కాపు మరియు గాజులు కాపులకు చెందిన వారికి ప్రత్యేకంగా ఐఏఎస్ గ్రూప్ 1 గ్రూప్ 2 పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వాలని, ఓ.బి.సి కుల ధ్రువీకరణ పత్రము పొందుటలో వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చూపాలని, విదేశీ విద్యా పదకము అమలు చేయాలని, అలాగే కార్పొరేషన్ కు ఈ సంవత్సరం 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని ఆయా వర్గాల సంఘ నాయకులు కోరారు. ఈ సమావేశంలో మచిలీపట్నం తూర్పు కాపు సంఘ నాయకులు వాకమూడి శ్రీనివాస్, పిన్నింటి శ్రీనివాస్, విజయవాడ తూర్పు కాపు సంఘ నాయకులు కోన శ్రీవారి సత్యానారాయణ, కునుకు రాజశేఖర్ శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శరత్ చంద్ర, వేల్పూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాలవలస యశస్వి

భారీగా విరాళాలు

ప్రజాశక్తి గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థాన జీర్ణోద్ధరణ పనులకు గురువారం పలువురు దాతల నుంచి విరాళాలు వెల్లువెత్తాయి. ఆలయాభివద్ధికి శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ రూ.50వేలు, శాఖమూరి శ్రీనివాసరావు, శివశ్రీ దంపతులు రూ.10,116, విజయవాడ వాస్తవ్యులు మద్దుకూరి ధనలక్ష్మి రూ.10,116, వినుకొండ వాస్తవ్యులు అల్లా ఆంజనేయులు, అనురూప దంపతులు రూ.10,116, లంకసాని నరసింహమూర్తి, మీనాక్షి దంపతులు రూ.10,116, కాకినాడ వాస్తవ్యులు మద్దిపట్ల సుధాకర్, పద్మ దంపతులు రూ.10,116, గోళ్ళ బ్రహ్మాజీ, విజయశ్రీ దంపతులు రూ.10,116, గద్దె సత్యనారాయణ, సుబ్బలక్ష్మి దంపతులు రూ.10,116, తదితరులు విరాళాల్ని అందజేశారు. ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, మాజీ జెడ్పీటీసీ కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, డైరెక్టర్ వల్లభనేని బుడ్డిబాబు, చాపరాల రామారావు, దేవస్థాన ధర్మకర్తలు మురాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: బూడిద రవాణా టెండర్ రద్దు చేయాలని, స్థానిక లారీ ఓనర్స్, డ్రైవర్స్‌కు ఉచితంగా లోడింగ్ చేయాలని డిమాండ్ చేస్తూ లారీ యజమానులు చేపట్టిన రిలే దీక్షలు 21వ రోజుకు చేరుకున్నాయి. త్వరగా ప్రభుత్వం, ఎన్‌టిటిపిఎస్ యాజమాన్యం స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. బూడిద చెరువు నుంచి 40 ఏళ్లుగా ఉచితంగా బూడిదను తరలించుకుంటూ జీవనం సాగిస్తున్న లారీ యజమానులను రోడ్డున పడేసి బూడిదను ప్రైవేట్ పరం చేసి కార్పొరేట్ సంస్థకు అప్పగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంస్థల వద్ద రూ.3 వేలకు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గౌరవరం ప్రాథమిక



వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు 20 టన్నుల యూరియా, 5 టన్నుల 10:26:26, 5 టన్నుల డీఏపీ మందు కట్టలను సహకార సంఘం చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, సీఈవో నెట్టెం నాగేశ్వరరావు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా కట్ట నరసింహారావు మాట్లాడుతూ గౌరవరం సహకార సంఘము ద్వారా సకాలంలో రైతులందరకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందజేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు డిక్షనరీ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని బాలుర ఉన్నత



పాఠశాలలో గురువారం గొల్లపల్లి రఘునాథ్ అందించిన గణితం, ఇంగ్లీష్ డిక్షనరీలను విద్యార్థులకు మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్ చేతుల మీదుగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివి నాగేశ్వరరావు పాఠశాలలో సైకిల్ షెడ్ ఏర్పాటుపై దశరథ జనార్ధన్‌ను కోరగా దీనితో త్వరలో సైకిల్ షెడ్ ఏర్పాటు చేస్తానని జనార్ధన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి రఘునాథ్, కట్ట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, మేక వెంకటేశ్వర్లు, అన్వర్ పాల్గొన్నారు.

ఎలుకల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గురువారం సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా



జగ్గయ్యపేట వ్యవసాయ సంచాలకులు సి.భవాని మాట్లాడుతూ వరి పంటలో విత్తనాలు నాటిన రోజు నుండి కోతల వరకు ఎలుకలు దాడి చేసి నష్టం కలిగిస్తాయని తెలిపారు. మడిలో మొలకెత్తి విత్తనాలను, పెరుగుతున్న మొలకలను మరియు నాటు వేసిన తర్వాత పిలకలను, కోత దశలో కంకులను ఇవి నష్టపరుస్తాయని తెలిపారు. బ్రోమోడయోలోన్ మందులను రైతు సేవ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నామని, ఈ సదావకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి వరలక్ష్మి, ఆర్ఎస్కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఐద్వా పతాకావిష్కరణలు

ప్రజాశక్తి-విజయవాడ: అనంతపురంలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో 61, 63వ డివిజన్లలో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మహాసభలను విజయవంతం చేయాలనే నినాదంతో పూలతో చక్కగా అలంకరించారు. ఈ సందర్భంగా ఐద్వా ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. సరోజ, సెంట్రల్ సిటీ కార్యదర్శి జి ఝాన్సీ మాట్లాడుతూ మహిళా సమస్యలపై ఐద్వా నిరంతరం పోరాడుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా కోటి మంది మహిళా సభ్యత్వంతో అతిపెద్ద సంఘంగా రూపుదిద్దుకుందన్నారు. సంఘం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు మహిళా సమస్యలపై అనేక ఉద్యమాలు చేస్తుందని పేర్కొన్నారు. స్థానికంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు బాల్య వివాహాల నిరోధక చట్టం, ఆస్తి హక్కు చట్టం, నిర్భయ చట్టం ఇటువంటి అనేక చట్టాల కోసం పోరాడిన సంఘం ఐద్వా అని అన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కోసం నేటికీ ఉద్యమిస్తుందని పేర్కొన్నారు. అలాగే



ఐద్వా 16వ రాష్ట్ర మహాసభలలో మద్యం, మత్తు పదార్థాలను అరి కట్టాలని, మైక్రో ఫైనాన్స్ పేరుతో వేధింపులు అరికట్టాలని, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ మహాసభలో తీర్మానాలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు దేవి కుమారి ,అరుణ ,అమ్ములు, విజయ, పిచ్చమ్మ, సుజాత, శివమ్మ, నిర్మల, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ఎల్‌విపిఇఐలో అత్యాధునిక వైద్య సేవలు



ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో వయో వృద్ధుల నేత్ర సంరక్షణలో భాగంగా అత్యాధునిక నేత్ర వైద్య సేవలు అందిస్తున్నట్టు వృద్ధుల నేత్ర సంరక్షణ విభాగాధిపతి డాక్టర్ అవినాష్ పతేంగే తెలిపారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సం పురస్కరించుకుని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ప్రాంగణంలో ఈ నెల ఒకటో తేదీ నుంచి నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ అవగాహన కార్యక్రమాల ముగింపు సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్‌తో పాటు తమ ఎల్వీపీఈఐ ఇతర క్యాంపస్‌లలో ఎల్డర్లీ ఐ కేర్ సెంటర్స్ (ప్రత్యేక వృద్ధుల నేత్ర సంరక్షా కేంద్రాలు) అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవి వృద్ధాప్యంలో వచ్చే నేత్ర సమస్యల పట్ల అవగాహన కల్పించి చికిత్సలు అందిస్తాయన్నారు. ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సంప్రదాయ నేత్ర సంరక్షణను మించి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంటిగ్రేటెడ్ కేర్ ఫర్ ఓల్డర్ పీపుల్ (ఐసీఓపీఈ) అందిపుచ్చుకుని నేత్ర సంరక్షణలో సమగ్రతను సాధించిందని గుర్తు చేశారు.

23న దుర్గమ్మకు గాజుల అలంకరణ

ప్రజాశక్తి-విజయవాడసిటీ: ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ఈ 23న గాజుల అలంకారాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ స్థానాచార్యులు, కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఈ మేరకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ మహోత్సవానికి యాత్రికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పెట్రోల్, డీజిల్‌ను జిఎస్‌టి పరిధిలోకి తేవాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : పెట్రోల్, డీజిల్‌ను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని, తద్వారా ధరలు తగ్గించి ప్రజలకు పెట్రోలియం ఉత్పత్తులను అందుబాటులోకి తేవాలని కేంద్ర ప్రభుత్వానికి సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు భారంగా ఉన్న పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని కోరారు. 18 శాతం స్లాబ్‌లోకి పెట్రోల్, డీజిల్ తీసుకురావాలని సూచించారు. పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పన్నులను తగ్గించాలని కోరారు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : విజయవాడ శివారులోని కొత్తూరు తాడేపల్లిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాప్‌లపై పోలీసులు దాడి చేశారు. కొత్తపేట సీఐ కొండలరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ దాడిలో 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ షాపు నిర్వహిస్తున్న జమ్ములమ్మపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు ఉంటాయని సిఐ హెచ్చరించారు.

టయోటా ఫార్చ్యూనర్ లీడర్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

టయోటా కిర్లోస్కర్ మోటార్స్ (టీకేఎం) 2025 ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్‌ను మార్కెట్లోకి తీసుకువస్తోందని టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రతినిధి వరీందర్ వాధ్వా చెప్పారు. సమకాలీన స్టైలింగ్, సాటిలేని పనితీరును కోరుకునే ఎస్‌యూవీ అభిమానుల ఆకాంక్షలను తీర్చడానికి 2025 ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్ జాగ్రత్తగా రూపుదిద్దబడిందన్నారు. తాజా 2025 ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్ 4 క్రాస్, 2 ఆటోమేటిక్, మ్యానువల్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్‌లలో లభ్యమవుతుందని, యాటిట్యూడ్ బ్లాక్, సూపర్ వైట్, పెర్ల్ వైట్, సిల్వర్ రంగుల్లో అందుబాటులో ఉంటుందన్నారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-తిరువూరు: ఈ నెల 7వ తేదీన చిలకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ గేమ్ అండర్-17 బాలబాలికలు ఉమ్మడి కృష్ణాజిల్లా పవర్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో తిరువూరు నాగార్జున జూనియర్ కాలేజీ విద్యార్థి వి.సువర్ణ 43 కేజీల విభాగంలో 222, శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని టీ ఇంజిల 69 కేజీల విభాగంలో 197, వి.గణేష్ 49 కేజీల విభాగంలో



వెయిట్ లిఫ్టింగ్‌లో 92 కేజీల బరువుని ఎత్తి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్‌కు ఎంపికైన విద్యార్థులను తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కుమారి కె.మాధురి, మున్సిపల్ కమిషనర్ మనోజ, చైర్ పర్సన్ కె.నిర్మల, పవర్ లిఫ్టింగ్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగు బండి విశ్వేశ్వరరావు గురువారం నగర పంచాయతీ కార్యాలయంలో అభినందించారు.

18న చెకుముకి పరీక్ష

ప్రజాశక్తి-తిరువూరు: విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేందుకు జెవివి ప్రతి ఏటా చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తుందని జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్ తెలిపారు. దానిలో భాగంగా ఈ నెల 18న పాఠశాల, మండల స్థాయిలో నవంబర్ ఒకటిన, జిల్లా స్థాయిలో నవంబర్ 23న, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో చెకుముకి పరీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. 8, 9, 10వ తరగతి చదివే ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చని ఆయన వివరించారు. దీనికి సంబంధించిన గోడ పత్రికను బుధవారం రాత్రి స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు ఎం.హరికృష్ణ, ఎం.రాంప్రదీప్, కె.పాపారావు, పి.శీనయ్య, ఎం.సుధాకర్, బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక కమిటీ సమావేశం డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్లో ఎన్టీఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ మామిడి సీతారామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి ఉపాధ్యాయులు విద్యాసంస్థలు సహకారంతో చెకుముకి సైన్స్



ఇబ్రహీంపట్నంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

సంబరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చెకుముకి సైన్ సంబరాలు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీతారామారావు, ఎన్టీఆర్ జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు వెనిగళ్ల మురళీమోహన్, ఉపాధ్యక్షులు కామేశ్వరరావు, జెవివి కొండపల్లి శాఖ కార్యదర్శి ఎస్ నాగరాజు, ఎస్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.